అక్టోబర్ 10, 2017.

**<u>ది భావన రిషి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై జరిమానా విధింపు.</u>**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం ,1949 సెక్షన్ 47A(1) (b) మరియు సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) ప్రకారం**, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా **తమకు దఖలుపరచబడిన అధికారాలతో** ది భావన రిషి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) నగదు జరిమానా విధించింది. డైరెక్టర్స్ మరియు వారి బంధువులకు లోన్స్ మరియు అడ్వాన్సులకు సంబంధించి రిజర్వు బ్యాంకు ఆదేశాలు మరియు నిబంధనలు ఆ అర్బన్ బ్యాంకు ఉల్లంఘించినందుకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

2. రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. నిజానిజాలు పరిశీలించినప్పుడు, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగ్గవేనని, రిజర్వు బ్యాంకు నిర్ణయానికి వచ్చినది.

అజిత్ ప్రసాద్

ప్రెస్ రిలీజ్: 2017-2018/980

అసిస్టెంట్ అడ్వైజర్